www.prajapaksham.in
ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి భద్రాద్రి
మంగళవారం | 28 | అక్టోబర్ | 2025
పేజీలు : 8

## ఎసిబికి చిక్కిన గ్రామ పరిపాలన అధికారి



-వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్ నిమిత్తం రూ 60వేలు డిమాండ్
-ముందుగానే రూ.40వేలు చెల్లించిన రైతు
-మిగిలిన రూ.15వేలు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్న ఏసీబీ

2లో..

# ఫలించిన మంత్రి తుమ్మల కృషి






-ఖమ్మం నగరానికి మంచినీటికి శాశ్వత పరిష్కారం
-రూ. 200 కోట్లు మంజూరు చేసిన ప్రభుత్వం
-పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా మంచినీటి సరఫరా

ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ : అపర భగీరథుడు రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కృషి ఫలించింది. ఖమ్మం నగర ప్రజలు ఎదుర్కొంటున్న మంచినీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని ఆయన సంకల్పానికి అడుగులు పడ్డాయి. ఖమ్మం నగరానికి సురక్షితమైన తాగునీటిని అందించేందుకు శాశ్వత పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 200 కోట్లు నిధులను విడుదల చేసింది. పెరుగుతున్న జనాభా

మిగతా 2లో..












# ఫలించిన మంత్రి తుమ్మల కృషి

(మొదటిపేజీ తరువాయి)
అవసరాలను దృష్టిలో ఉంచుకుని ఖమ్మం నగరానికి అత్యాధునీక నీటి సరఫరా వ్యవస్థను రూపొందించనున్నారు. మున్నేరు, పాలేరు నుంచి నగరానికి ఏడాది పాటు నిరంతరం మంచినీటిని అందించేలా ప్రణాళికలు రూపొందించారు. మున్నేరు నది నుంచి ఎనిమిది నెలల పాటు నీటి సరఫరా జరుగుతుండగా వేసవిలో పాలేరు జలాశయం నుంచి నీరు అందించేలా మంత్రి తుమ్మల చర్యలు చేపట్టారు. ఈవిధంగా రెండు వనరుల ఆధారంగా ఖమ్మం నగరానికి సురక్షితమైన నీటి సరఫరా జరిగేలా ప్రణాళికలు చేశారు. గతంలో ఖమ్మం నగరంలోని త్రీటౌన్ ప్రాంతానికి దానవాయి గూడెం ఫిల్టర్ బెడ్ ద్వారా నీటి సరఫరా నిర్వహించే వారు. ఇప్పుడు ఆ వ్యవస్థను మరింత విస్తరించి ఆధునీక సౌకర్యాలతో అప్‌గ్రేడ్ చేయనున్నారు. అదే విధంగా ఖమ్మం నగరానికి ప్రధానంగా లకారం ట్యాంక్ నుంచి నీటి సరఫరా కొనసాగుతుంది. నగర విస్తీర్ణంతో పాటు జనాభా పెరగడంతో ప్రస్తుతం ఉన్న వనరులు సరిపోవడం లేదు. దీనికి పరిష్కారంగా కొత్త పైపులైన్‌లు, ఫిల్టర్‌బెడ్‌లు, పంపుహౌజ్‌లు నిర్మించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశారు. ఖమ్మం నగర ప్రజలకు సురక్షిత మంచినీటిని అందించడంతో పాటు భవిష్యత్తులో కూడా మంచినీటి కొరత ఉండకుండా ఉండేలా తగు చర్యలు చేపట్టారు. మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రత్యేకంగా మంచినీటి ఇబ్బందులు లేకుండా ఉండేందుకు ప్రభుత్వం నుంచి రూ. 200 కోట్ల నిధులను మంజూరు చేయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, మంత్రి తుమ్మల నాగేశ్వరరావు లకు నగర ప్రజలు కృతజ్ఞతలు తెలిపి హర్షం వ్యక్తం చేస్తున్నారు.

## చాంబర్ ఎన్నికల్లో 37 నామినేషన్‌లు దాఖలు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల్లో భాగంగా తొలి రోజు 37 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి పిబి శ్రీరాములు తెలిపారు. చాంబర్ ఆఫ్ కామర్స్ ఎన్నికల కు సంబంధించి సోమవారం సహాయ కార్యదర్శి పదవికి ఒకటి, కోశాధ్యక్షులు పదవికి ఒకటి, సెంట్రల్ ఈసి కి ఒకటి, అగ్రికల్చర్ మోటార్ శాఖకు మూడు, మిర్చి శాఖకు నాలుగు, ఎగుమతి శాఖకు మూడు, దిగుమతి శాఖకు 24 మొత్తం 37 నామినేషన్లు దాఖలైనట్లు ఎన్నికల అధికారి తెలిపారు. నామినేషన్ల స్వీకరణ బుధవారంతో ముగియనుంది. ఈ కార్యక్రమంలో చాంబర్ ఆఫ్ అధ్యక్షులు చిన్ని కృష్ణారావు, ప్రధాన కార్యదర్శి మెంతుల శ్రీశైలం, ఉపాధ్యక్షులు సోమ నర్సింహారావు, సహాయ కార్యదర్శి మన్నెం కృష్ణయ్య, కోశాధ్యక్షులు తల్లాడ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎసిబికి చిక్కిన గ్రామ పరిపాలన అధికారి

**ప్రజాపక్షం/ములకలపల్లి:** ములకలపల్లి తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం గ్రామ పరిపాలన అధికారి లంచం తీసుకుంటూ అవినీతి నిరోధక శాఖ(ఏసీబీ)అధికారులకు పట్టుబడ్డాడు. ఉమ్మడి ఖమ్మం జిల్లా ఏసీబీ డీఎస్పీ వై రమేష్ ఆధ్వర్యంలో బృందం ములకలపల్లిలో తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన రైడ్‌లో సోమవారం ఈ పూసుగూడెం గ్రామ పరిపాలన అధికారి బానోత్ శ్రీనివాస్ నాయక్ పూసుగూడెంకు చెందిన ఓ రైతు వద్ద వ్యవసాయ భూమి రిజిస్ట్రేషన్, పాసుబుక్ ఇప్పిస్తానని సంబంధించి మొత్తం రూ 60వేలు లంచం డిమాండ్ చేశాడు. అప్పటికే రూ 40వేలు తీసుకున్న శ్రీనివాస్ నాయక్ సోమవారం మిగిలిన బ్యాలెన్స్ రూ 15వేలు తీసుకుండగా ఏసీబీ అధికారులు రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. పట్టుబడిన శ్రీనివాస్ నాయక్ గతంలో బూర్గంపాడు మండలంలోని నాగినేనిప్రోలురెడ్డిపాలెం విఆర్‌వోగా పని చేశాడని, ఆ సమయంలో కూడా ఇతను పలు అవినీతి ఆరోపణలు ఎదుర్కొన్నట్లు సమాచారం. ఏసీబీ అధికారులు ఇతనిపై కేసు నమోదు చేసి తదుపరి విచారణ చేపట్టారు. తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ పరిపాలన అధికారి అయ్యప్ప దీక్షలో ఉండగా లంచం తీసుకోవడంతో మండలంలో ఈ వార్త సంచలనంగా మారింది. ఏసీబీ అధికారి డిఎస్పీ వై రమేష్ మాట్లాడుతూ బానోత్ శ్రీనివాస్ నాయక్ వ్యవహారంలో పై అధికారుల పాత్ర ఏమైనా ఉన్నదా లేదా అని విచారిస్తున్నామని తెలిపారు. అలాగే ఎవరైనా అధికారులు లంచం అడిగితే 1064 నెంబర్‌కు ఫోన్ చెయ్యాలని అన్నారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయండి

**-సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు**





**పజాపక్షం/బోనకల్:** సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను డిసెంబరు 26న ఖమ్మంలో పెద్ద ఎత్తున నిర్వహించనున్నట్లు, ఈ సభను సిపిఐ శ్రేణులు జయప్రదం చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబు పిలుపునిచ్చారు. మండలంలోని కలకోట, ఆళ్లపాడు గ్రామాల్లో శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయాలని కోరుతూ 4వ రోజు ఇంటింటి ప్రచార కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా తోట రామాంజనేయులు, బెజవాడ రవిబాబులు మాట్లాడుతూ కమ్యూనిస్టు పార్టీ డిసెంబర్ 26, 1925 సంవత్సరంలో ఉత్తరప్రదేశ్‌లోని కాన్పూర్‌లో ప్రారంభించడం జరిగిందన్నారు. కమ్యూనిస్టు పార్టీ నిర్భంధంలో పుట్టి పెరిగిన పార్టీ అని అన్నారు. బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా భారతదేశంలో సంపూర్ణ స్వాతంత్రం రావాలని పిలుపునిచ్చినటువంటి ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ అన్నారు. దేశవ్యాప్తంగా కష్టజీవులు, శ్రమజీవులు తరపున నిలబడినటువంటి పార్టీ అని తెలిపారు. ఉత్సవాలలో రాష్ట్ర నాయకులతో పాటు, జాతీయ, ఇతర దేశ నాయకులు పాల్గొని ప్రసంగించున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి యంగల ఆనందరావు, సిపిఐ మండల కార్యవర్గసభ్యులు ఆకెన పవన్, మాతంగి శ్రీనివాసరావు, యంగల పెద్దరమేష్, సోసైటి ఛైర్మన్ బలుగూరి అచ్చయ్య, బెజవాడ నరేష్, బెజవాడ నరసింహరావు, మల్లాది ధనరాజ్, బెజవాడ పుల్లయ్య, యంగల వెంకటమ్మ, మాతంగి జనార్థన్ తదితరులు పాల్గొన్నారు.

## అన్నదానానికి రూ. 25వేలు విరాళం



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** శ్రీవిశాలక్ష్మి సమేత శ్రీ కాశీ విశ్వేశ్వర స్వామి ఆలయంలో అన్నదానానికి దేవభక్తిని కిషోర్‌బాబు విజయ దంపతులు రూ. 25, 516 విరాళంగా అందించారు. ప్రతి సోమవారం ఆలయంలో వెయ్యి మంది భక్తులకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహిస్తున్నారు. అందులో భాగంగా సోమవారం నిర్వహించిన అన్నదాన కార్యక్రమానికి దేవభక్తిని కిషోర్ దంపతులు (శ్రీనివాస శబరి వైన్స్) రూ.25,516 లను విరాళంగా అందించారు. అన్నదాన కార్యక్రమంలో భక్తులు భారీగా హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఛైర్మన్, కార్పొరేటర్ నాగండ్ల కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అతిథి అధ్యాపకులను రెన్యువల్ చేయాలి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** అతిథి అధ్యాపకులను రెన్యువల్ చేసి, పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరుతూ జిల్లా ఇంటర్మీడియట్ అధికారి రవిబాబు కు అతిథి అధ్యాపకులు సోమవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్బంగా అతిథి అధ్యాపకులు మోత్కూరి రామకృష్ణ మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభమై ఐదు నెలలు గడుస్తున్నా విద్యార్థులకు తరగతులు చెప్పడానికి అధ్యాపకులు లేరన్నారు. ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో డిస్టఫ్ అయిన అతిథి అధ్యాపకులు రెన్యువల్ కోసం ఎదురు చూస్తున్నారని తెలిపారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం రెన్యువల్ చేసి పెండింగ్ వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. గత పదేళ్లుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అతిథి అధ్యాపకులుగా పని చేస్తున్నామన్నారు. గతేడాది మార్చి 12న నూతనంగా నియమితులైన రెగ్యులర్ అధ్యాపకుల వల్ల 1256 మంది అతిథి అధ్యాపకులు డిస్టఫ్ కాబడ్డారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం 1654 మంది అతిథి అధ్యాపకులను కొనసాగిస్తామని హామీ ఇచ్చారని కానీ 398 మందిని మాత్రమే కొనసాగిస్తూ ఉత్తర్వులు ఇవ్వడం జరిగిందన్నారు. ఖమ్మం జిల్లాలో 15 ఖాళీలు ఏర్పడ్డాయని అదేవిధంగా ప్రతి జిల్లాలోనూ ఏర్పడిన ఖాళీల ఆధారంగా 494 అతిథి అధ్యాపక పోస్టులు అవసరమన్నారు. అదేవిధం గా గత విద్యా సంవత్సరంలో నాలుగు నెలలకు సంబంధించిన వేతనాలను రాష్ట్ర ప్రభుత్వం చెల్లించక పోవడంతో అతిథి అధ్యాపకులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. అతిథి అధ్యాపకులను రెన్యువల్ చేసుకుని పెండింగ్ వేతనాలు చెల్లించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అతిథి అధ్యాపకులు నాగేశ్వరరావు, వెంకటకృష్ణ, సంధ్య, ప్రమీల, సనా నక్షత్ పాల్గొన్నారు.









# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి



**-ప్రజావాణిలో అర్జీలను స్వీకరించిన అదనపు కలెక్టర్లు**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా।। పి.శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు డా।। పి.శ్రీజ, పి. శ్రీనివాసరెడ్డి లు ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామస్తులు తమ గ్రామంలో డబుల్ బెడ్‌రూం ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక సరిగ్గా జరగలేదని దీనిపై విచారించి నిరుపేదలకు ఇండ్లు ఇప్పించాలని దరఖాస్తు చేశారు. బోనకల్ మండలం గోవిందాపురం గ్రామానికి చెందిన విశ్వేశ్వరరావు సర్వే నెం. 17 స్థలం నెం.42లో ఐదు సెంట్ల నివాస స్థలం 1991లో ప్రభుత్వం తన తండ్రి బాలయ్యకు మంజూరు చేసిందని దీనిని ఇస్రం కుటుంబరావు అనే వ్యక్తి పంచాయతీ రికార్డులో అక్రమంగా ఎక్కించుకుని ఆక్రమించుకున్నాడని తన తండ్రి స్థలం తనకు ఇప్పించాలని దరఖాస్తు చేశారు. సింగరేణి మండలం మాణిక్యారం ప్రాంతానికి చెందిన కొత్తూరు వీరమ్మ స్వాతంత్ర్య సమరయోధుడైన తన భర్త కృష్ణమూర్తి కొంత కాలం క్రితం మృతి చెందాడని తనకు ఇల్లు లేక ఇబ్బందులు పడుతున్నానని ఖమ్మంలో ఇంటి స్థలం ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేశారు. ఆయా దరఖాస్తులను పరిశీలించిన అదనపు కలెక్టర్లు సత్వరమే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌వో ఎ. పద్మశ్రీ, డిఆర్‌డివో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏవో శ్రీనివాసరావు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు





**-జోనల్ ఆఫీస్‌ను ప్రారంభించిన మేయర్**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ప్రజలకు మరింత విస్తృతంగా సేవలు అందించేందుకు జోనల్ ఆఫీస్‌ను ఏర్పాటు చేసినట్లు ఖమ్మం కార్పోరేషన్ మేయర్ పునుకొల్లు నీరజ తెలిపారు. ఖమ్మం నగరంలోని 32వ డివిజన్ జమలాపురం కేశవరావు పార్కులో ఏర్పాటు చేసిన కొత్త జోనల్ ఆఫీస్‌ను సోమవారం మేయర్ పునుకొల్లు నీరజ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు మరింత సులభంగా మున్సిపల్ సేవలను అందించేందుకు జోనల్ ఆఫీస్‌ను ఏర్పాటు చేసినట్లు ఆమె తెలిపారు. పౌర సమస్యలను స్థానిక స్థాయిలోనే పరిష్కరించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. నగరాభివృద్ధితో పాటు ప్రజలకు మెరుగైన సేవలను అందించేందుకు ఖమ్మం కార్పోరేషన్ సంస్థ మరిన్ని కార్యక్రమాలు చేపడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో సహాయ కమిషనర్ అనిల్‌కుమార్, కార్పొరేటర్ దోన్‌వాన్ సరస్వతి, ఈఈ కృష్ణలాల్, డిఈ శ్రీనివాసులు, హార్టికల్చర్ ఆఫీసర్ రాధిక, ఏఈలు, స్థానికులు పాల్గొన్నారు.

**జోనల్ ఆఫీస్‌ను సందర్శించిన కమిషనర్...**

ఖమ్మం కార్పోరేషన్ పరిధిలోని 32వ డివిజన్ జమలాపురం కేశవరావు పార్కులో ఏర్పాటు చేసిన నూతన జోనల్ ఆఫీస్‌ను ఖమ్మం మున్సిపల్ కమిషనర్ అభిషేక్ అగస్త్య సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజలకు వేగవంతమైన సేవలు అందించేందుకు జోనల్ ఆఫీస్‌ను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రజల పట్ల సిబ్బంది మర్యాద పూర్వకంగా వ్యవహరించాలన్నారు. సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపేవిధంగా వ్యవస్థను బలోపేతం చేస్తున్నామన్నారు. జోనల్ ఆఫీస్ పరిధిలో శానిటేషన్, రోడ్ల మరమ్మతులు, లైటింగ్ వంటి అంశాలపై నిరంతరం పర్యవేక్షించాలన్నారు. ప్రతి ఫిర్యాదుపై వేగంగా స్పందించాలని సూచించారు.

# పంట పొలాలకు దారిని ఏర్పాటు చేయండి





**-ఎమ్మెల్యే రాందాస్‌నాయక్**
**-వినతిపత్రం అందించిన బ్రాహ్మణపల్లి రైతులు**

**ప్రజాపక్షం/వైరా:** వైరా రిజర్వాయర్ కుడి కాల్వ ఒకటో నెంబర్ డిస్ట్రిబ్యూటర్ క్రింద పొలాలకు వెళ్లేందుకు దారి ఏర్పాటు చేయాలని వైరా శాసనసభ్యులు మాలోతు రాందాస్‌నాయక్‌కి ఫణితి సైదులు ఆధ్వర్యంలో పలువురు రైతులు ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ వినతిపత్రం అందజేశారు. పలువురు రైతులు మాట్లాడుతూ ఒకటో నెంబర్ కాల్వ క్రింద 150 ఎకరాలు ఆయకట్టు ఉంది. బ్రాహ్మణపల్లి రైతులు తమ సొంత ఖర్చులతో దారి ఏర్పాటు చేసుకుంటున్నాము. గత 50 సంవత్సరాలు నుంచి దారి ఏర్పాటు చేయలేదు. కాల్వ కట్టనే దారిగా వాడుకోవడం వలన ఇబ్బందిగా వడ్లు గడ్డి తోలుకుంటున్నారు. దీనిని రెండు కిలోమీటర్ల రోడ్డు అవసరం ఉందని వివరించారు. ప్రతిరోజు వందలాది మంది రైతులు, కూలీలు రాకపోకలు జరుగుతున్నాయని రోడ్డును మంజూరు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైరా మండల కాంగ్రెస్ నాయకులు ఫణితి సైదులు, వైరా మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు చెరుకూరి చలపతిరావు, పోటు మధు, ఏలూరి ప్రభాకర్‌రావు, తన్నీరు నాగేశ్వరరావు, సూర్యదేవర శ్రీధర్, ఏలూరు వెంకటేశ్వరరావుతో పాటు పలువురు రైతులు పాల్గొన్నారు.

# జమలాపురంలో ప్రత్యేక పూజలు, దీపోత్సవం

**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** తెలంగాణ తిరుపతిగా ప్రతిసిద్ధిగాంచిన జమలాపురం శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆలయంలో కార్తీకమాసం సందర్భంగా దేవాదాయ ధర్మాదాయశాఖ కమీషనర్ ఆదేశాలతో ప్రత్యేక పూజలు దీపోత్సవ కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు శ్రీనివాస్‌శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా ప్రతి సోమవారం సామూహిక శ్రీ సత్యనారాయణ స్వామి వ్రతంలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సామూహిక సత్యనారాయణ స్వామి వ్రతంలో గ్రామంలోని భక్తులో పాటు చుట్టూ పక్కల గ్రామాల నుండి 37మంది జంటలు పాల్గొన్నారు. కార్తీక పౌర్ణమిని పురస్కరించుకుని దేవాలయ ప్రాంగణంలోని శ్రీవారి కోనేరు వద్ద కార్తీక దిపోత్సవం, గంగా హారతి కార్యక్రమాలు ఘనంగా నిర్వహించనున్నట్లు



శ్రీనివాస్‌శర్మ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ వేదపండితులు విజయకృష్ణ, సాయి అభిలాష్‌శర్మ, ముఖ్య అర్చకులు వెం.వెంకటమరణ, రఘురామకృష్ణ, అర్చకులు, సిబ్బంది, భక్తులు పాల్గొన్నారు.

# నేటి భట్టి పర్యటనను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/మధిర :** తెలంగాణ ఉపముఖ్యమంత్రి, విద్యుత్‌శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్క మధిర మండల పర్యటనను విజయవంతంచేయాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మిరియాల రమణగుప్తా పిలుపునిచ్చారు. సోమవారం స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క చేతుల మీదుగా మధిర నియోజకవర్గంలో ఒకే రోజు రూ.43కోట్లతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. మధిర పట్టణంలోని రూ.28కోట్ల వ్యయంతో విద్యుత్ అండర్ కేబుల్ పనులకు, మడుపల్లిలో రూ.3కోట్ల వ్యయంతో ఏర్పాటు చేయనున్న నూతన సబ్ స్టేషన్ నిర్మాణ పనులకు వైరా జిలుగుమాడు సబ్‌స్టేషన్ వద్ద శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. ఈ పర్యటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, డివిజన్ కమిటీ అధ్యక్షులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, అభిమానులు అధికసంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో డివిజన్ కమిటీ సభ్యులు షేక్.జహంగీరర్, బుల్లెద్దు రాజేంద్ర, బాణావత్ వెంకటరమణనాయక్, షేక్.బాజీ, తలుపుల వెంకటేశ్వర్లు, మాగం ప్రసాద్, కోటా డేవిడ్, బండారు నర్సింహారావు, మోదుగు బాబు, షేక్.రబ్బాన్ని, విజయ్ పాల్గొన్నారు.

# సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రం ప్రారంభం



**ప్రజాపక్షం/ మధిర :** మధిర మండల పరిధిలోని మాటూరు మంజిత్ కాటన్ మిల్లులో ఏర్పాటు చేసిన సిసిఐ పత్తి కొనుగోలు కేంద్రాన్ని మధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నర్సింహారావు సోమవారం ప్రారంభించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పత్తి పంటను సిసిఐ కొనుగోలు కేంద్రానికి తీసుకుని వచ్చి ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరను పొందాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ రాంబాబు, వైస్ చైర్మన్ ఐలూరు సత్యనారాయణరెడ్డి, మార్కెట్ సెక్రటరీ చంద్రశేఖర్, మండల పట్టణ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు సూరంశెట్టి కిషోర్, మిరియాల రమణగుప్తా తదితరులు పాల్గొన్నారు.

# వారసత్వ శిల్పాలు, శాసనాలను కాపాడుకోవాలి






**ప్రజాపక్షం/మధిర :** మధిర పరిసరాల్లో ఉన్నఅద్భుత శిల్పాలు, చారిత్రక కట్టడాలు, శాసనాలను కాపాడుకోవాలని పురావస్తు పరిశోధకుడు, ప్లీచ్ ఇండియా ఫౌండేషన్ సిఈఓ డాక్టర్ ఈమాని శివనాగిరెడ్డి అన్నారు. మధిర మండలంలో మాటూరు చెన్నకేశవాలయం శివాలయం పల్లె ప్రకృతి వనాల వద్ద 13వ శతాబ్ధి(కాకతీయుల కాలం)కి చెందిన సూర్య మహిషాసురమర్ధిని, గణేశా, నంది, నాగదేవతల శిల్పాలు, శాసనాలను పరిశీలించి స్తానికులకు వాటి చారిత్రక ప్రాధాన్యత వివరించి అవగాహన కల్పించారు. శిల్పాలపై వేసిన రంగులు తొలగించి ప్రాచీనతను కాపాడుకోవాలని విజ్ఞప్తి చేశారు. అనంతరం దెందుకూరులోని ఆంజనేయస్వామి ఆలయంలోని కాకతీయుల కాలపు యోగిని, గణేశా, వీరభద్ర, భద్రకాళి, సూర్య, నంది విగ్రహాలను శాసనాలను సందర్శించి వాటిపై స్తానికులకు వివరించారు. ఈ కార్యక్రమంలో మల్లాది వాసు, రైల్వే కోటేశ్వరరావు, గుర్రం రామారావు తదితరుల పాల్గొన్నారు.

# టేబుల్ టెన్నిస్‌లో గోల్డ్ మెడల్ సాధించిన గద్దల సిరి



**ప్రజాపక్షం/ బోనకల్ :** మేడ్చల్ డిఆర్ఎస్ ఇంటర్నేషనల్ స్కూల్‌లో ఈ నెల 24, 25తేదీల్లో జరిగిన టెన్నిస్ రాష్ట్రస్థాయి పోటీల్లో జానకీపురం గ్రామానికి చెందిన గద్దల సిరి గోల్డ్‌మెడల్‌ను సాధించింది. ఖమ్మం సాహితి జూనియర్ కాలేజిలో ఇంటర్ ప్రథమ సంవత్సరం చదువుతున్న గద్దల సిరి టెన్నిస్ అండర్ 17 క్రీడల్లో బాలికల విభాగం నందు డబుల్స్‌లో గోల్డ్‌మెడల్, సింగిల్స్‌లో సిల్వర్ మెడల్ సాధించింది. కోచ్ సాంబమూర్తి తనశిక్షణలో సిరి మెడల్స్ సాధించడం పట్ల తన సంతోషాన్ని వ్యక్తం చేశారు. గోల్డ్ మెడల్ సాధించిన సిరిని ఖమ్మం జిల్లా క్రీడల అధికారి సునీల్‌రెడ్డి, బాలసాని విజయ్ తదితరులు అభినందించారు. తమ కూతురుకి శిక్షణ ఇచ్చి గోల్డ్ మెడల్ సాధనకు కృషి చేసిన కోచ్ సాంబమూర్తికి సిరి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు.

# రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/ఎర్రుపాలెం :** ప్రతి మంగళవారం రైతు వేదికలో రైతుల సందేహాలను నివృత్తి చేసేందుకు ఏర్పాటు చేస్తున్న వీడి యో కాన్సరెన్స్‌లు రైతులు సద్వినియోగం చేసుకోవాలని మధిర సహాయ వ్యవసాయ సంచాలకులు ఎస్.విజయ్‌చంద్ర అన్నారు. మండల ఎఓ సాయిశివతో కలిసి మాట్లాడుతూ మండల రైతుల వీడియో కాన్సరెన్స్ ద్వారా వ్యవసాయ విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు, అధికారులు సలహాలు సూచనలు ఇవ్వటానికి రైతు నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని, వారిచ్చే సూచలను పాటించి అధిక దిగుబడులు పొందాలన్నారు. ప్రతి మంగళవారం ఉదయం 10గంటల నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం అవుతుందని, రైతులు అడిగిన సందేహాలకు శాస్త్రవేత్తలు, అధికారులు అప్పటికప్పుడే వారి సందేహాలు నివృత్తి చేయడం జరుగుతుందన్నారు. 28వ తేదీన మంగళవారం జరగబోయే రైతునేస్తం కార్యక్రమంలో పత్తి కొనుగోలు కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన కిపాస్ కిసాన్ యాప్‌పై మొక్కజొన్న కొనుగోళ్లపై రైతులకు వివరించారు. రైతు సోదరులందరూ వీడియో కాన్సరెన్స్‌లకు ఎర్రుపాలెం, మీనవోలు, జమలాపురం రైతువేదికల్లో హాజరుకావాలని కోరారు.

# సిపిఐ సీనియర్ నాయకులు బాగం కేశవులు మృతి

-నివాళులర్పించిన కూనంనేని, బాగం, సాబీర్‌పాషా తదితరులు







ప్రజాపక్షం/ ఖమ్మం : సిపిఐ సీనియర్ నాయకులు, ఉమ్మడి ఖమ్మం జిల్లా రైతు సంఘం నాయకులు బాగం కేశవులు (83) సోమవారం మృతి చెందారు. సుజాతనగర్ మండలం అంజనాపురం గ్రామానికి చెందిన కేశవులు సిపిఐలో చురుకైన నాయకునిగా పని చేశారు. పలు ఉద్యమాలకు ఆయన నాయకత్వం వహించారు. కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. కేశవులుకు భార్య, ఇద్దరు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. కేశవులు మృతి వార్త తెలిసిన వెంటనే సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి ఎస్‌కె సాబీర్ పాషా, పలువురు సిపిఐ నాయకులు కేశవులు మృతదేహంపై అరుణ పతాకాన్ని ఉంచి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా కూనంనేని మాట్లాడుతూ సిపిఐ సీనియర్ నాయకులు రజబ్‌అలీ, గురుప్రసాద్ వంటి వారితో కలిసి కేశవులు పని చేశారని ఆయన మృతి రైతాంగ ఉద్యమాలకు తీరని లోటన్నారు. ఆయన ఆశయ సాధనకు పునరంకితం కావడమే మనం ఆయనకు ఇచ్చే సరైన నివాళి అని ఈ సందర్భంగా కూనంనేని తెలిపారు. వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కొండపర్తి గోవిందరావు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నాయకులు సలిగంటి శ్రీనివాస్, చంద్ర నరేంద్రకుమార్, కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, భూక్యా దస్రు, జిల్లా సమితి సభ్యులు కె.హన్మంతరావు, జక్కుల రాములు, ధర్మారావు, సిహెచ్ వెంకటేశ్వరరావు, పి.వెంకటేశ్వరరావు, నాగా సీతారాములు, మండే వీరహన్మంతరావు, కోనేరు సత్యనారాయణ, మనోహర్, తాళ్లూరి ధర్మారావు, బాగం శేషభూషణం, జి. సత్యనారాయణ, తాళ్లూరి పాపారావు, ప్రముఖ వైద్యులు నాగరాజు, రమేష్‌బాబు తదితరులు ఉన్నారు.

## రోడ్ల గుంతలపై బీఆర్ఎస్ పార్టీ నిరసన



ప్రజాపక్షం/కరకగూడెం: మాయ మాటలతోటి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ ప్రజలను, అభివృద్ధిని వదిలేసి నిద్రమత్తులో వ్యవహరిస్తుందని బీఆర్ఎస్ పార్టీ కరకగూడెం మండల అధ్యక్షులు రావుల సోమయ్య పేర్కొన్నారు. సోమవారం కరకగూడెం మండలంలోని అనంతారంలోని బయ్యారం తాడ్వాయి ప్రధాన రహదారిపై ఉన్న గుంతలను మరమ్మత్తులు వెంటనే చేయాలని బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు బుడగం రాము, కొమరం రాంబాబు, అత్తె నాగేశ్వరరావు, రేగా సత్యనారయణ, అత్తె సత్యనారాయణ, గుడ్ల రంజిత్, బైరశెట్టి చిరంజీవి, ఊకె రామానాథం, పాయం నర్సింహారావు, గొగ్గల నాగమణి, పసునురి అంజయ్య, నిట్టా ఏడుకొండలు, ఈసం సమ్మయ్య, కొమ్మ ప్రసాద్, సుతారి నాగేష్, బట్టా బిక్షపతి, తాటి వెంగళరావు, యాకుబ్ ఖాన్, ఫాజిల్ హుస్సేన్, రాజేశ్వరరావు, పాయం క్రిష్ణ, అత్తె ముకుందా, మునిగెపువ్వు వెంకన్న, నిట్టా ప్రభాకర్, సిద్ది సునీల్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభకు జయప్రదం చేయాలి



ప్రజాపక్షం/కారేపల్లి: ఖమ్మంలో డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను జయప్రదం చేయాలని సిపిఐ అనుబంధ సంస్థ రైతు సంఘం ఖమ్మం జిల్లా ఉపాధ్యక్షులు పుచ్చకాయల శ్రీనివాస్ అన్నారు. విశ్వనాథపల్లి గ్రామ పంచాయతీలో గడప గడపకు సిపిఐ కార్యక్రమం నిర్వహించారు. ఈకార్యక్రమంలో సిపిఐ నాయకులు వద్దే వెంకటేశ్వర్లు, నూతలపాడు శ్రీనివాస్, మేదరమెట్ల ప్రేమ్ చందు, చిలుముల వీరయ్య, దాసరి సైదులు, చలిముల అచ్చయ్య, మోదుగు నవమణి, చిలుముల వెంకన్న, చిలుముల అచ్చయ్య, ప్రభుదాస్, ఇసనపల్లి వెంకటేష్, కిన్నెర ముత్తమ్మ, చిగుర్తి రంగయ్య, చిగుర్తి నీలమ్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఏఐటియుసి 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయండి



ప్రజాపక్షం/ఇల్లందు: ఏఐటియుసి అనుబంధ సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ గుర్తింపు సంఘం ముఖ్య కార్యకర్తల సమావేశం ఉపాధ్యక్షులు దాసరి రాజారామ్ అధ్యక్షతన సోమవారం స్థానిక విఠల్ రావు భవన్ నందు జరిగింది. ఈసమావేశానికి ముఖ్యఅతిథిగా వర్కర్స్ యూనియన్ కేంద్ర కమిటీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కె సారయ్య పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ భారత కార్మికోద్యమంలో అలుపెరుగని పోరాటానికి ఏఐటియుసి నాంది పలికిందని, 1920 అక్టోబర్ 31న బొంబాయి కేంద్రంగా ఏఐటియుసి ఆవిర్భవించిందని నాటి నుండి నేటి వరకు అనేక ఉద్యమాలు నడిపిందన్నారు. ఏఐటియుసి 105 సంవత్సరాల సుదీర్ఘ చరిత్రలో కార్మిక హక్కుల కోసం అనేక మంది నాయకులు ప్రాణాలను అర్పించారని గుర్తు చేశారు. ఇల్లందు కేంద్రంగా ఏఐటియుసి ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించాలని, గనులపై కార్మికు వాడల్లో ఉత్సవాలు నిర్వహించాలని ఆవిర్భావ దినోత్సవ వేడుకలను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈసమావేశంలో బ్రాంచ్ కార్యదర్శి ఎండి నజీర్ అహ్మద్, బ్రాంచ్ ఆర్గనైజింగ్ కార్యదర్శి కొరిమి సుందర్, సిపిఐ పట్టణ మండల కార్యదర్శులు బాస శ్రీనివాస్, బొప్పిశెట్టి సత్యనారాయణ, బ్రాంచ్ కార్యవర్గ సభ్యులు అజ్మీరా కిషోర్, సామల శ్రీనివాస్, ఉడుత ఐలయ్య, సాంబమూర్తి, తదితరులు పాల్గొన్నారు.

## రహదారులకు మరమ్మతులు చేయాలి



ప్రజాపక్షం/బూర్గంపాడు: బూర్గంపాడు మండల పరిధిలోని రహదారులు అన్ని అధ్వాన్నంగా మారడంతో ప్రజలు అవస్థలు పడుతూ ప్రయాణించాల్సిన వస్తున్నదని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరెడ్డి రమణారెడ్డి అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపు మేరకు బూర్గంపాడు మండలంలోని ప్రధాన రహదారులపై ఏర్పడ్డ గుంతలను వెంటనే మరమ్మతులు చేయాలని బిఆర్ఎస్ మండల పార్టీ ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతన మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు దాటినా అధ్వాన్నంగా మారిన రోడ్ల గురించి పట్టించుకునే వారు కరువయ్యారు. ఇప్పటికే ఉన్న గుంతలు వర్షాలతో మరింత ప్రమాదకరంగా మారి వాహనదారులకు నరకం చూపిస్తున్నాయి. నిత్యం ఏదో ఒక చోట ప్రమాదాలు జరుగుతుండటం..వాహనదారులు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చేరుతుండటం నిత్యకృత్యమైందన్నారు. వెంటనే బూర్గంపాడు మండలంలో దారుణ..దారులుగా ఉన్న రహదారులను మరమ్మత్తులు చేయాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# కుమ్మరులకు రాజకీయంగా అవకాశం కల్పించాలి



ప్రజాపక్షం/పాల్వంచ : సాజికంగా వెనుకబడిన కుమ్మరులకు రాజకీయ అవకాశాలు కల్పించాలని, అంతరించి పోతున్న చేతి వృత్తులను కాపాడటానికి ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందించి కాపాడాలని కుమ్మరి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు ఏడుకొండల వెంకటేశం, రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మల్లెల ఉషారాణిలు అన్నారు. స్థానిక అంబేద్కర్ సెంటర్‌లో గల ఓ హోటల్‌లో ఆ సంఘం జిల్లా స్థాయి సర్వ సభ్య సమావేశం జిల్లా అధ్యక్షులు బాడిశ శంకర్‌రావు అధ్యక్షతన సోమవారం జరిగింది. ఈ సంధర్భంగా నాయకులు మాట్లాడుతూ చదువుకు, ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన కుమ్మరులు ఐక్యంగా ముందుకు సాగుతూ మన హక్కులను సాధించుకోవాలన్నారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో కమిటిలు వేసుకోవాలని సూచించారు. ఐక్యత ఉంటే అన్ని రంగాలలో అభివృద్ధి సాధించటానికి అవకాశం ఉందన్నారు. గ్రామీణ ప్రాంతాలోని కుమ్మరులకు చేతనిండా పనిలేకపోవటంతో తీవ్ర ఇబ్బందులకు గురి అవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రోత్సాహకాలను అందించి కుమ్మరి కులవృత్తులను కాపాడాలని కోరారు. కాలానికి అనుగుణంగా మారుతున్న ప్రస్తుత తరుణంలో ఆధునిక యంత్రాలను అందించి ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో గంగాధర వీరయ్య, నిధనంపల్లి బాల క్రిష్ణ, రేణిగుంట రవి, కొయ్యడ బ్రహ్మం, మల్లెల వీర నారాయణ, తిగుళ్ళ శ్రీనివాస్, గంగాధర శ్రీనివాస్, పోరంపల్లి సత్యనారాయణ, పోరంపల్లి కుమార్, పెద్దారపు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక తనిఖీ ఉపయోగకరంగా ఉండాలి



ప్రజాపక్షం/పాల్వంచ : సామాజిక తనిఖీ అనేది సిబ్బంది ఉత్సాహంగా పనిచేయటానికి, కూలీలకు ఉపయోగకరంగా ఉండాలని ఎంపిడిఓ కుడుముల విజయ భాస్కర్ రెడ్డి అన్నారు. పాల్వంచ ఎంపిడిఓ కార్యాలయ సమావేశ మందిరంలో సోమవారం మండలంలో 2024, 25 సంవత్సరంలో ఉపాధి హామీ పథకం ద్వారా చేపట్టిన పనులకు సంభందించిన 17వ, విడత సామాజిక తనిఖీ సమన్వయ సమావేశం జరిగింది. కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి శ్రీనివాసరావు,ఎస్ఆర్‌పిలు సుధాకర్, రాజశేఖర్, ఎంపిడిఓ చెన్నకేశవులు, ఏపిఓ పోరండ్ల రంగా, ఈసి పుల్లయ్య, గ్రామ పంచాయితీ కార్యదర్శులు, డిఆర్‌పిలు, క్షేత్ర సాంకేతిక సహాయకులు పాల్గొన్నారు.

## ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా జాలాది రామక్రిష్ణ ప్రమాణస్వీకారం





ప్రజాపక్షం/వైరా: వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణస్వీకారం చేసిన జాలాది రామక్రిష్ణ, ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమానికి జాలాది రామక్రిష్ణ వైరా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం నుండి వ్యవసాయ మార్కెట్ వరకు భారీగా ద్విచక్ర వాహనాల ర్యాలీతో జాలాది రామక్రిష్ణ ఆత్మ కమిటీ డైరెక్టర్‌గా ప్రమాణ స్వీకారానికి బయల్దేరి వెళ్లారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్ రేవర్ల సత్యం, టెలికాం అడ్వైజర్ మెంబర్ మచ్చా రామారావు, మిట్టపల్లి నాగి, దార్న రాజశేఖర్, గరిదేపల్లి కిషోర్, పొన్నం ప్రసాద్, సాదం రవి, పోలూరు రాము, సాగిని నాగుతో పాటు పెద్ద ఎత్తున కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## ద్వంసమైన రహదారులను మరమ్మత్తులు చేయాలి



ప్రజాపక్షం/పాల్వంచ : పాల్వంచలో ద్వంసమైన రహదారులను వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు మంతపురి రాజుగౌడ్ అన్నారు. ఆ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక దమ్మపేట సెంటర్‌లో దెబ్బతిన్న రోడ్లలో గుంతలను పూడ్చాలని, శాశ్వత మరమ్మత్తులు చేయాలంటూ సోమవారం ఆందోళన చేపట్టారు. ఈ కార్యక్రమంలో నాయకులు దాసరి నాగేశ్వరరావు, సురేష్ కుమార్ యాదవ్, దరిమెళ్ళ మురళీక్రిష్ణ, నడిగట్ల రంజిత్, జీవన్, ఆర్. అఖి, రాజేష్, వినోద్, విజయ్, పాటకోటి ప్రసాద్, ఎస్‌కే. రియాజ్‌సాయి,అఫ్రీద్, షారూఖ్, ఎస్. రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

# సిబ్బంది పద్ధతి మార్చుకోకపోతే వేటు తప్పదు

**-విషయాన్ని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తా**
**-ఎమ్మెల్యే డా. మట్టా రాగమయిదయానంద్**
**-ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే**





**ప్రజాపక్షం/సత్తుపల్లి:** ప్రభుత్వ ఆసుపత్రిలోని సిబ్బంది పై కుప్పలు, తెప్పలుగా ఫిర్యాదులు వస్తున్నాయని, పద్ధతి మార్చుకోవాలని తమ సహనాన్ని చేతకానితనంగా తీసుకుంటే వేటు తప్పదని హెచ్చరించారు సత్తుపల్లి శాసన సభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ కుమార్. సత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రిని ఎమ్మెల్యే రాగమయి సోమ వారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. వైద్యుల హాజరు పట్టికను పరిశీలించి,రోగులకు అందుతున్న వైద్య సేవల గురించి ఆరా తీశారు.ఆసుపత్రిని పరిశీలించి పరిశుభ్రత పాటించాలని సిబ్బందికి సూచించారు. నూతనంగా నిర్మిస్తున్న 100 పడకల ఆసుపత్రి పరిశీలించారు, నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులపై ఆరా తీశారు.ఎప్పటి లోగా పనులు పూర్తవుతాయని, త్వరగా పనులు పూర్తి చేయాలని ఆదేశించారు. నాసిరకం ఇటుక, కంకర తదితరాలు వాడితే ఇబ్బంది పడతారని గుత్తేదారుకు హెచ్చరికలు పంపారు. డయాలసిస్ వల్లన ఇబ్బందిగా మారుతుందని చూసుకోవాలన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో నూతన మిషనరీ, ప్రెగ్నెన్సీ హార్ట్ బీట్ మీషన్, సిజరీయన్ మెటిరీయల్స్, నార్మల్ డెలివరీ మెటీరీయల్స్, కార్డియాక్ , ఐసియూ మానిటర్స్, ఐఆర్ థర్మామీటర్స్,ఆపరేషన్ , లైట్స్, డెంటల్ ఎక్స్ రే, డెంటల్ , చైర్ తదితరాలు కొనుగోలు నిమిత్తం సింగరేణి సిఎస్ఆర్ ఫండ్స్ 14 లక్షలు మంజూరయ్యాయని వీటిలోసత్తుపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి రూ. 8 లక్షలు. పెనుబల్లి ఆసుపత్రికి రూ. 6లక్షలు విడుదలయ్యాయన్నారు. సిబ్బంది పద్ధతి మార్చుకోవాలికొంతమంది సిబ్బంది కొన్ని సంవత్సరాలుగా ఇక్కడే తిష్ట వేయడంతో మొనార్కుల్లా వ్యవహరిస్తున్నారని వారు పద్ధతి మార్చుకోవాలని, రోగులు పట్ల ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని సూచించారు. లేకుంటే కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని హెచ్చరించారు. తమ సహనాన్ని మరోలా చూడొద్దని, సహనం కొంతవరకే ఉంటుందని, సహనం తప్పితే వేటు తప్పదన్నారు. డయాలసిస్ చేసిన అనంతరం వస్తున్న వృధాని పైపుల ద్వారా డ్రైనేజీకి మరల్చి పారిశుధ్య నిర్వహణ చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ నరసింహకు సూచించారు. పారిశుద్ధ్య సిబ్బంది విధులు పట్ల నిర్లక్ష్యం చూపించొద్దని, పారిశుధ్య, ఆసుపత్రి సిబ్బంది విషయంలో మరో మారు ఫిర్యాదులు రాకుండా చూడాలని ఆసుపత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావుకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పున్నం సత్యనారాయణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు గాదే చెన్నారావు, మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ తోట సుజలరాణి , ఆసుపత్రి కమిటి సభ్యులు ఐ.కుమారి, మొరిశెట్టి సాంబ,ఫయాజ్, కాంగ్రెస్ సీనియర్ ఐ. శ్రీను, కమల్ పాషా, పింగుల సామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# అర్బన్ పార్క్‌ను ఆదర్శంగా ఉంచండి



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** సత్తుపల్లి పట్టణంలో ఉన్న అర్బన్ పార్కును ఆదర్శంగా ఉంచాలని, ప్రజలు ఆహ్లాదంగా పార్కులో తిరిగేలా సౌకర్యాలు కల్పించాలన్నారు సత్తుపల్లి శాసనసభ్యురాలు డా.మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్. అటవీ శాఖ ఆధ్వర్యంలో అర్బన్ పార్కులో కొత్తగా కొనుగోలు చేసిన ట్రాక్టర్ ను ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ సోమవారం ప్రారంభించారు. ముందుగా ఎమ్మెల్యే రాగమయికి అటవీ అధికారులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాదె చెన్నకేశవరావు, కమల్ పాషా, డివిజన్ ఫారెస్ట్ ఆఫీసర్ మంజుల, ఎఫ్ ఆర్ ఓ స్నేహలత, ఫారెస్ట్ సిబ్బంది, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# హస్తంతోనే అభివృద్ధి : డా.మట్టా



**ప్రజాపక్షం/సత్తుపల్లి:** హస్తంతోనే అభివృద్ధి సాధ్యమని, పేదల నేస్తం, హస్తమని సూచించారు రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయకుమార్. హైదరాబాద్ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల ప్రచారంలో బాగంగా సోమవారం వెంగళరావు నగర్ కాలనీలో డోర్ టు డోర్ ప్రచారంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డా. మట్టా దయానంద్ విజయ్ కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ రాయల నాగేశ్వరరావుతో కలిసి పాల్గొన్నారు. ప్రజలతో మమేకమై ప్రతి ఇంటి వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి పనులను సంక్షేమ పథకాలను వివరించారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న ఇందిరమ్మ ప్రభుత్వంలో జూబ్లీహిల్స్ నియోజకవర్గం కూడా భాగస్వామ్యం కావాలని అందరికీ అందుబాటులో ఉండే స్థానిక వ్యక్తి మంచి మనిషి నవీన్ యాదవ్ కి ఓటు వేసి కాంగ్రెస్ పార్టీని గెలిపించి మీ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని దయానంద్ జూబ్లీహిల్స్ ప్రజలకు సూచించారు.ప్రతి ఇంటికి వెళ్లి ఆప్యాయంగా పలకరించి, వారి వారి కష్టాలను విని, సమస్యల పరిష్కారమయ్యేలా సీఎం రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ప్రచార కార్యక్రమంలో సత్తుపల్లి ఏఎంసీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, సత్తుపల్లి యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గణేష్ బాబు, సత్తుపల్లి నియోజకవర్గ ఎన్.ఎస్.యూ.ఐ అధ్యక్షులు సందీప్ గౌడ్, దీపక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మిడ్ డే మీల్స్ కార్యక్రమం ప్రారంభం

**ప్రారంభించిన శాసనసభ్యులు పాయం**



**ప్రజాపక్షం/మణుగూరు:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మణుగూరు నందు లయన్స్ క్లబ్ ఆఫ్ అశ్వాపురం స్టార్స్, లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు విజన్ లయన్స్ క్లబ్ ఆఫ్ మణుగూరు ల తరపున కళాశాలలో ప్రతిరోజు భోజనం తెచ్చుకోలేని విద్యార్థుల కొరకు మధ్యాహ్న భోజన పథకాన్ని పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గత సంవత్సరం నుండి కళాశాలలో మధ్యాహ్న భోజన పథకం అమలు చేయడం ద్వారా ఉత్తమ ఫలితాలు, అడ్మిషన్ల సంఖ్యను పెరిగిందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నోడల్ అధికారి హెచ్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలలో హాజరు శాతం పెంచడానికి విద్యార్థుల ఆకలి తీర్చడానికి లయన్స్ క్లబ్, కళాశాల బృందం చేస్తున్న కృషిని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎన్ సత్య ప్రకాష్, మణుగూరు క్లబ్ చాటర్ ప్రెసిడెంట్ పెల్లారిశెట్టి హరిబాబు, రీజినల్ చైర్మన్ మొత్తం శెట్టి నాగేశ్వరరావు, మణుగూరు విజన్ ప్రెసిడెంట్ బి సురేష్, సెక్రటరీ కృష్ణ, ట్రెజరర్ వి కిరణ్, ఫస్ట్ వైస్ ప్రెసిడెంట్ ఎండి కుర్షిద్, ఇంజనీర్ ఆదిత్యన్, డాక్టర్ కోటేశ్వరరావు, గాజుల రమేష్, డాక్టర్ సమ్మయ్య, డాక్టర్ బి వి సత్యనారాయణ, జి నాగేశ్వరరావు, కళాశాల సిబ్బంది పుర ప్రముఖులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంక్ నిర్మాణానికి శంకుస్థాపన



మణుగూరు మండలం వాసవి నగర్ లో 30 లక్షల రూపాయల వ్యయంతో 40 వేల లీటర్ల కెపాసిటీ గల వాటర్ ట్యాంక్ నిర్మాణానికి పినపాక శాసన సభ్యులు పాయం వెంకటేశ్వర్లు సోమవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ వాసవి నగర్ ప్రజల అవసరాలను ముందుగానే గుర్తించి, తాగునీటికి ఎటువంటి ఇబ్బందులు పడకూడదని 30 లక్షల రూపాయలు మంజూరు చేయించి యుద్ధ ప్రాతిపదికన పనులు జరిపించి గ్రామ ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కోరారు. అనంతరం వాటర్ ట్యాంక్ నిర్మాణ పరిసరాలలో మొక్కలు నాటే కార్యక్రమంలో పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డిటిరామారావు, ఏఈ రామారావు, ఎంపిఓ వెంకటేశ్వర్లు, పీడబ్ల్యూఈఎస్ అరుంధతి, డి బ్రహ్మదేవ్, మండల అధ్యక్షులు పీరినాకి నవీన్, టౌన్ అధ్యక్షులు శివ సైదులు, మహిళా అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, శివాలయం చైర్మన్ కూచిపూడి బాబు, పినపాక నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు తరుణ్ రెడ్డి, 14 టైర్ ప్రెసిడెంట్ దుగ్గంపూడి ఈశ్వర్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాలను విజయవంతం చేద్దాం



**ప్రజాపక్షం/మణుగూరు:** డిసెంబర్ 26వ ఖమ్మం లో జరుగు 5 లక్షల మంది తో జరుగు భారీ బహిరంగ సభ ను జయ ప్రదం చేయాలని కోరుతూ సీపీఐ మణుగూరు పట్టణ కార్యదర్శి దుర్గ్యాల సుధాకర్ నాయకత్వం, మండల కార్యదర్శి జక్కుల రాజబాబు నాయకత్వ టీం, జిల్లా సమితి సభ్యులు జంగం మోహన్‌రావు టీం, మహిళా సమైఖ్య జిల్లా కార్యదర్శి మున్నా లక్ష్మీ కుమారి టీం, జిల్లా సమితి సభ్యులు ఎడారి రమేష్ టీంలు కరపత్రాలు పంచుతూ విస్తృత ప్రచారం నిర్వహిస్తున్నారు. మొత్తం 5 టీమ్ లుగా ఏర్పడి ప్రచారం నిర్వహిస్తున్నారు. ఈ ప్రచార కార్యక్రమంలో ఏఐటీయూసీ మణుగూరు మండల అధ్యక్ష కార్యదర్శులు గడ్డం వెంకటేశ్వర్లు, రాయల బిక్షం, సీపీఐ నాయకులు ఎస్‌కే. సర్వర్, మంగి వీరయ్య, తోట రమేష్,వేర్పుల నరేష్, అదెర్ల రాములు, బొజ్జ సదానందం, ఎస్డీ ఉమర్, శ్రీకాకుళం వీరమల్లు, ఈర్ల రామకోటి, రంజిత్, కన్నెబోయిన ప్రసాద్, నోముల రవి, పులిగల రమేష్, సతీష్, కృష్ణ, ఆంజనేయులు పాల్గొన్నారు.

# నేటి ధర్నాని జయప్రదం చేయండి

**ప్రజాపక్షం/మణుగూరు:** నేడు బిటిపిఎస్ గేట్ ముందు జరిగే ధర్నాని జయప్రదం చేయాలని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపంథా) మణుగూరు డివిజన్ కార్యదర్శి ఆర్. మధుసూదన్ రెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిటిపిఎస్, సిఎస్ఆర్ నిధులను నిర్వాసిత గ్రామాల అభివృద్ధికి ఉపయోగించాలని, రోడ్లు, డ్రైనేజీలు, విద్యా, వైద్యం, విద్యుత్తు, త్రాగునీరు తదితర సమస్యలను పరిష్కరించాలని, స్థానికులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని, మణుగూరు నుండి బీటీపీఎస్ వరకు రోడ్డును తక్షణమే బాగు చేసి ప్రమాదాలను నివారించి, దుమ్ము, ధూళిని అరికట్టి ప్రజల ఆరోగ్యాలను కాపాడాలని డిమాండ్ చేస్తూ నేడు బీటీపీఎస్ గేటు ముందు జరిగే ధర్నాలో పార్టీలకతీతంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ధర్నా విజయవంతం కోసం వివిధ గ్రామాలలో గ్రూప్ మీటింగ్స్ ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు.

# సిపిఐ శతాబ్ది ఉత్సవాల ముగింపు సభను విజయవంతం చేయండి



**ప్రజాపక్షం/నేలకోండపల్లి :** సిపిఐ శతాబ్ది వేడుకల సందర్భంగా డిసెంబర్ 26న ఖమ్మం లో జరిగే భారీ బహిరంగ సభను విజయవంతం చేయాడనికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం సిపిఐ మండల కార్యాలయంలో మండల కౌన్సిల్ మరియు ముఖ్య కార్యకర్తల సమవేశం ను రాయల మాధవరావు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా భాను ప్రసాద్ మాట్లాడుతూ.... సిపిఐ వందేండ్ల చరిత్రను, నిర్వహించిన ఉద్యమాలను చేపట్టిన ప్రజా పోరాటాలను వాడవాడలో, గడప గడపకు తీసుకెళ్లాలన్నారు. సుదీర్ఘ ఉద్యమ చరిత్ర కలిగిన అనేక ప్రజా పోరాటాలను చేసి విజయాలను అందించిన సిపిఐ వందేల్లా ఘన చరిత్ర నేటి తరానికి, ఇంటింటికి, గడపగడపకు అందించటంతో పాటు యువతరంలో ఉద్యమ స్ఫూర్తిని రగిలించడమే శతాబ్ది ఉత్సవాల ముగింపు లక్ష్యమన్నారు. అఖిలభారత స్థాయి సిపిఐ 100 ఏళ్ల ముగింపు ఉత్సవాలను మన ఖమ్మం లో నిర్వహించుకోవడం మనందరి అదృష్టమని అన్నారు. డిసెంబర్ 26న జరిగే శతాబ్ది ఉత్సవాలు ముగింపు సభకు అన్ని వర్గాల ప్రజలు హాజరై చరిత్రలో నిలిచిపోయేలా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి మారిశెట్టి వెంకటేశ్వరరావు, జిల్లా కౌన్సిల్ సభ్యులు కనక బండి సీతారాములు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, పాలపాటి అశోక్, కౌన్సిల్ సభ్యులు పోలంపల్లి నారాయణ, చావా గణపతి, తమ్మిశెట్టి మమత, ఎస్.కె సత్తార్, వల్లాల కృష్ణ, బాలిన కృష్ణంరాజు, అలేటి మహేష్, మేకల పుల్లయ్య, కాశాబోయిన అయోధ్య తదితరులు పాల్గోన్నారు.

# ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య



**ప్రజాపక్షం/పెనుబల్లి:** చెట్టుకు ఉరి వేసుకుని వ్యక్తి ఆత్మహత్య చేసుకున్న ఘటన ఖమ్మం జిల్లాలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పెనుబల్లి మండలం బయన్నగూడెం గ్రామం వద్ద నేషనల్ హై వే పక్కన ఉన్న మామిడి తోటలో సోమవారం ట్రాక్టర్ తో దుక్కి దున్నుతుండగా చెట్టుకు ఉరి వేసుకుని ఉన్న గుర్తుతెలియని శవాన్ని ట్రాక్టర్ డ్రైవర్ గుర్తించాడు. విఎం బంజరు పోలీసులకు సమాచారం అందించగా యస్ఐ వెంకటేష్ ఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు. మృతుడు పెనుబల్లి మండలం లంకపల్లి గ్రామానికి చెందిన నడ్డి శాంత కుమార్ (26) గా గుర్తించారు. మృతుడు గత 20 రోజులు క్రితం ఇంట్లో చెప్పకుండా వెళ్లాడని వెతికిన దొరకక పోవడంతో వస్తాడులే అని వదిలేసారు. బయన్నగూడెం వద్ద మృత దేహాన్ని కుటుంభ సభ్యులు గుర్తించి దుస్తులు ఆధారంగా శాంత కుమార్ గా నిర్ధారించారు. మృత దేహాన్ని పోస్ట్ మార్టం నిమిత్తం పెనుబల్లి ఏరియా హాస్పిటల్ కు తరలించారు. విఎం బంజరు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# ప్రశాంతంగా ముగిసిన మద్యం దుకాణాల డ్రా



### - డ్రా తీసి షాపులు అప్పగించిన కలెక్టర్

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : జిల్లాలో మద్యం దుకాణాల లైసెన్సుల కేటాయింపు ఓసం నిర్వహించిన డ్రా ప్రశాంత వాతావరణంలో ముగిసింది. జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం క్లబ్‌లో నిర్వహించిన డ్రా కార్యక్రమానికి ట్రైనీ కలెక్టర్ సౌరబ్ శర్మ, జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్యతో పాటు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాలను పూర్తిగా అనుసరించి మద్య దుకాణాల లైసెన్సుల కేటాయింపు ప్రక్రియ పూర్తి పారదర్శకంగా నిర్వహించినట్లు చెప్పారు. అభ్యర్థులదరికీ సమాన అవకాశాలు కల్పించేందుకు లాటరీ పద్ధతిలో డ్రా నిర్వహించినట్లు చెప్పారు. ప్రతీ దశలోనూ మానవీయ జోక్యం లేకుండా ప్రక్రియను పూర్తి చేశామని పేర్కొన్నారు. కార్యక్రమం మొత్తం సిసిటివి పర్యవేక్షణలో వీడియో రికార్డింగ్‌తో ఎల్ఇడి స్క్రీన్ ద్వారా ప్రజలసమక్షంలో స్పష్టమైన నియమ నిబంధనల ప్రకారం నిర్వహించినట్లు చెప్పారు. ఉదయం 11 గం.లకు ప్రారంభమైన డ్రా కార్యక్రమం మధ్యాహ్నం 2 గం.లకు ప్రశాంత వాతావరణంలో ముగిసిందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో మొత్తం 3922 దరఖాస్తులు ఉండగా 88 దుకాణాల లైసెన్సులు కేటాయించబడ్డాయని కలెక్టర్ వెల్లడించారు. మండలాల వారీగా లైసెన్సుల వివరాలను అధికారికంగా ప్రకటించారు. ఎంపికైన అభ్యర్థుల నిర్దేశిత కాలవ్యవధిలో లైసెన్సు, ఫీజులు చెల్లించి, షాపుల స్థాపనకు సంబంధించిన తదుపరి చర్యలు పూర్తి చేయాలని సూచించారు. మద్యంవిక్రయాలవిషయంలో ప్రభుత్వం మార్గదర్శకాలు, పరిమితులు తప్పని సరిగా పాటించాలని, వాటిని ఉల్లఘిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఎక్సైజ్ ప్రధాన లక్ష్యం ఆధాయ సమీకరణతో పాటు మద్యం నియంత్రణలో చట్టబద్ధమైన పద్ధతులను పాటించడం అని కలెక్టర్ గుర్తు చేశారు. అనుమతి లేకుండా మద్యం విక్రయించే అక్రమ దుకాణాలు, బెల్టుషాపులు, నకిలీ మద్యం తయారీ దుకాణాలపై ప్రత్యేకదాడులు, సర్వేలు కొనసాగుతాయని తెలిపారు.ప్రజలు కూడా సమాజిక బాధ్యతతో ఇలాంటి అక్రమ కార్యకలాపాలపై అధికారులకు ఎప్పటికప్పుడు సమాచారం ఇవ్వాలని కోరారు. ఈ డ్రా కార్యక్రమంలో ఎటువంటి గందరగోళం లేకుండా సమగ్రమైన ఏర్పాట్లతో ప్రశాంత వాతావరణంలో విజయవంతంగా ముగిసిందని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో అభ్యర్థులు, అధికారులు, సిబ్బంది అంతా సహకరించడం అభినందనీయం అన్నారు. కొత్తగూడెం డిఎస్‌పి అబ్దుల్ రెహమాన్, అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ కరంచంద్, ఇతర అధికారులు, సిబ్బంది తదితరులు ఈ డ్రా కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ముంచుకొస్తున్న మోంథా తుఫాన్

### -ఆందోళనలో రైతాంగం

### -అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు

ప్రజాపక్షం/ ఖమ్మం : బంగాళాఖాతంలో ఏర్పడిన వాయుగుండం తుఫాన్‌గా మారింది. రాగల 48 గంటల్లో ఉమ్మడి ఖమ్మంజిల్లాలో భారీ వర్షాలు కురవడంతో పాటు 70 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీచే అవకాశం ఉందని అధికారులు హెచ్చరిస్తున్నారు. రైతులు పంటలకు సంబంధించి తగు జాగ్రత్తలు తీసుకోవాలని హెచ్చరిస్తున్నారు. వరి కోతలు కోయవద్దని ఇతర వ్యవసాయ పనులకు సంబంధించి వర్షాలకు దెబ్బతినకుండా రక్షణ చర్యలు చేపట్టాలని సూచిస్తున్నారు. రెండు మూడు రోజుల పాటు వర్షాలు కురిసే అవకాశం ఉందని గంటకు 70 కిలో మీటర్ల వేగంతో ఈదురు గాలులు వీయవచ్చునని అధికారులు తెలిపారు.

# పిఎం శ్రీ పేరుతో కేంద్రం ఎన్ఇపి అమలు చేయడం సరైంది కాదు

ప్రజాపక్షం/భద్రాద్రి కొత్తగూడెం : కేంద్రంలోని నేరంద్రమోడి ప్రభుత్వం పిఎం శ్రీ పేరుతో నూతన విద్యావిధానాన్ని (నేషనల్ ఎడ్యుకేషన్ పాలసీ (ఎన్ఇపి))అమలు చేయడం సరైంది కాదని, కాషాయం పార్టీ విద్యార్థుల్లో కూడా మత తత్వాని నింపేందుకు కుట్రలు చేస్తోందని, వెంటనే ఎన్ఇపి విధానాన్ని రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి వరక అజిత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ మేరకు జిల్లా కేంద్రంలో నిరసన కార్యక్రమాన్ని చేపటటారు. ఈ సందర్భంగా అజిత్ మాట్లాడుతూ దేశవ్యాప్తంగా 202223 నుండి 202627 ఐదేళ్ల కాలంలో దేశవ్యాప్తంగా పిఎం శ్రీ సుమారుగా 14500 పాఠశాలలను నెలకొల్పాలని ప్రాథమిక విద్య నూతన విధానం ద్వారా మతతత్వ బోధనలు చేయాలని తలపెట్టారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వం దీనిని పునరాలోచన చేయాలని అన్నారు. దేశవ్యాప్తంగా విద్యావేత్తలు, ప్రగతిశీల మేధావి వర్గం కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన విద్యావిధానం సరైంది కాదని చెబుతున్నారని, దీనిని రద్దు చేయాలని తొలినాళ్ల నుండి ఏఐఎస్ఎఫ్ పోరాటాలు నిర్వహిస్తుందని గుర్తు చేశారు. ఇప్పటికైనా కేంద్ర ఎన్ఇపిని రద్దు చేయకుంటే దేశవ్యాప్త ఉద్యమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి మాణిక్యాల వినయ్, ఉపాధ్యక్షులు కొరిమి సంజయ్, నాయకులు మహాబి, మానస నాయకులు రాహుల్, మన్విత, వసంత తదితరులు పాల్గొన్నారు.

# అర్హులైన గిరిజనులకే సంక్షేమ ఫలాలు : ఐటిడిఏ పిఓ



ప్రజాపక్షం/భద్రాచలం : అర్హులన గిరిజనులకుసంక్షేమ ఫలాలు అందిస్తామని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. సోమవారం ఐటిడిఏ ఆవరణలో నిర్వహించిన గిరిజన దర్బారులో వివిధ ఆదివాసీ గ్రామాల నుండి తరలివచ్చిన గిరిజనుల నుండి దరఖాస్తులు స్వీకరించారు. వాటిని పరిశీలించిన పిఓ సమస్య పరిష్కారం నిమిత్తం సంబంధిత అధికారులకు బట్వాడా చేశారు. అనంతరం పిఓ మాట్లాడుతూ అర్హులైన ప్రతీ గిరిజన కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందేలా కృషి చేస్తామని చెప్పారు. ప్రతీ దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి అర్హులకు విడతల వారీగా పథకాలు అందేలా అధికారులు చిత్తి శుద్ధితో పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ డిడి అశోక్, ఆర్‌సిఓ అరుణ కుమారి, ఇఇ మధుకర్,ఏఓ రాంబాబు, ఇంచార్జ్ ఎస్ఓ భాస్కర్‌తో పాటు పలు శాఖలకు చెందిన అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**ఏఐ డిజిటల్ ప్లాట్ ఫామ్‌ను సద్వినియోగం చేసుకోవాలి :** నిరుద్యోగులను ఉద్యోగులుగా మార్చేందుకు తెలంగాణ రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య శాఖ ఏఐ ఆధారిత డిజిటల్ ప్లాట్ ఫామ్ ఏర్పాటు చేసిందని, గిరిజన యువతీ యువకులు దీనిని సద్వినియోగం చేసుకోవాలని ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి బి రాహుల్ అన్నారు. ఈ డిజిటల్ ప్లాట్‌ఫామ్ వైబ్‌సైట్ హెచ్‌టిటిపిఎస్//డిఇఇటి. తెలంగాణ.గవ్.ఇన్ లో పేర్లు నమోదు చేసుకోవాలని తెలిపారు. ప్రైవేటు రంగాల్లో విద్యార్హతను బట్టి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరుగుతుందని, భవిత సెల్ ఐటిడిఏలో పూర్తి వివరాలు కోసం సంప్రదించాలని సూచించారు.

# కాలనీల సమీపంలో మద్యం షాపులు, బెల్టు షాపులు నియంత్రించండి



ప్రజాపక్షం/భద్రాచలం : పట్టణంలోని ఐటిడిఏ రోడ్‌లో గల వైఎస్ఆర్ నగర్ సమీపంలో మద్యం దుకాణాలు, వాటికి అనుసందానంగా బెల్టు షాపులు లేకుండా సహకరించాలని కోరుతూ వైఎస్ఆర్ కాలనీకిచెందిన పలువురు సోమవారం ఐటిడిఏ పిఓ రాహుల్‌కు గిరిజన దర్బార్‌లో వినతి పత్రాన్ని అందజేశారు. ఈ మేరకు గుడి, బడి కూడా ప్రక్కనే ఉన్నాయని, అదే విధంగా గిరిజన మ్యూజియం కూడా ఉందని పేర్కొన్నారు. ఇటీవల కాలంలో గిరిజన మ్యూజియానికి పెద్ద ఎత్తున యాత్రికులు, భక్తులు వస్తున్నారని, విద్యార్థినీ విద్యార్థులు,స్థానికులు సైతం నిత్యం సంచరిస్తున్నారని, మద్యం దుకాణాలు ఇక్కడ ఉండటం వల్ల సమస్యలు తలెత్తుతున్నాయని చెప్పారు. దీనిని దృష్టిలో పెట్టుకుని మద్యం షాపులు, బెల్టు షాపులు కాలనీ, గుడి,బడికి సమీపంలో లేకుండా చూడాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాలనీ అభివృద్ధి కమిటీ సభ్యులు చంద్రశేఖర్, బాలయోగి, కృష్ణారావు, రవి,చిన్న పాపయ్య, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులకు ఆత్మ కమిటీ పాలకమండలి అందుబాటులో ఉండాలి



### ఆత్మ పాలకవర్గ ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ఎమ్మెల్యే

ప్రజాపక్షం/వైరా: వైరా నియోజకవర్గ ఆత్మ కమిటీ చైర్మన్‌గా వైరా మండలం సిరిపురం గ్రామానికి చెందిన మత్తూరు వెంకటేశ్వరరావుతో పాటు నియోజకవర్గంలోని ఐదు మండలాలకు చెందిన 25 మంది డైరెక్టర్లు సోమవారం వైరా వ్యవసాయ మార్కెట్ నందు జరిగిన ప్రమాణస్వీకారం కార్యక్రమంలో ముఖ్య అతిథిగా వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వైరా వ్యవసాయశాఖ ఏడిఏ తుమ్మలపల్లి కరుణశ్రీ ఆత్మ చైర్మన్‌గా మట్టూరు వెంకటేశ్వరరావు ప్రమాణస్వీకారం చేయించారు. అనంతరం 25 మంది డైరెక్టర్లను కూడా ప్రమాణస్వీకారం చేయించారు. ఈ సందర్భంగా నూతన ఆత్మ కమిటీ ఎమ్మెల్యే రాందాస్‌నాయక్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే రాందాస్‌నాయక్ మాట్లాడుతూ ఆత్మ కమిటీ రైతులకు అందుబాటులో ఉంటూ లాభదాయకమైన పంటలు సాగు చేసేవిధంగా సూచనలు, సలహాలు రైతాంగానికి ఇస్తూ ఉండాలని తెలంగాణలో ఇందిరమ్మ పాలన వచ్చిన తర్వాత వ్యవసాయ రంగానికి ప్రభుత్వం పెద్ద పీట వేస్తుందని, రైతు చల్లగా ఉంటే రాష్ట్రం చల్లగా ఉంటుందని అన్నారు. రైతుల అభివృద్ధి కోసం పెద్ద ఎత్తున రుణమాఫీ కూడా చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ బొర్ర గంగారావు, వ్యవసాయశాఖ కార్యదర్శి మంజుఖాన్, వ్యవసాయ అధికారి బాలాజీతో పాటు కారేపల్లి, ఏన్కూరు వ్యవసాయ అధికారులు, జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, తెలంగాణ రాష్ట్ర మార్క్‌ఫెడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, పిసిసి కార్యదర్శి కట్ల రంగారావు, పిసిసి కార్యదర్శి నూతి సత్యనారాయణ, మాజీ మున్సిపాల్ చైర్మన్ సూతకాని జైపాల్, వైరా మండల, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, దాసరి దానియేలు, యర్రా బాబు, బొంతు రాంబాబు, చెరుకూరు చలపతిరావు, సురేందర్, ఫణితి సైదులు, మచ్చా బుజ్జి, డాక్టర్ కాపా మురళీకృష్ణ, దార్న రాజశేఖర్, పొదిలి హరినాథ్, వీరంశెట్టి సీతారాములు, కట్ల సంతోష్, పగడాల మంజుల, సూర్యదేవర శ్రీధర్, వుండ్రు శ్యామ్‌బాబు, పలువురు వ్యవసాయ మార్కెట్ డైరెక్టర్లు పాల్గొన్నారు.

# కరకట్ట ప్రాంతాన్ని పరిశుభ్రంగా ఉంచాలి



ప్రజాపక్షం/భద్రాచలం : శ్రీరాముని దర్శనార్థం వచ్చే భక్తులు పుణ్యస్నానాలు ఆచరించే కరకట్ట గోదావరి తీరంలో పరిశుభ్రంగా ఉండేలా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఐటిడిఏ పిఓ రాహుల్ అన్నారు. సోమవారం గోదావరి కరకట్ట ప్రాం తంలో సబ్ కలెక్టర్ మ్రినాల్ శ్రేష్ఠ, రెవెన్యూ,గ్రామ పంచాయితీ, స్థానిక ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థుల ఆధ్వర్యంలో ప్లాస్టిక్ వ్యర్థాల తొలగింపు కార్యక్రమంలో ఆయన పాల్గొని తడి పొడి చెత్త సేకరణ నిర్వహించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గోదావరికి వచ్చే భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేందుకు వస్తుంటారని కరకట్ట, గోదావరి స్నానఘట్టాలు పరిశుభ్రంగా ఉంచాలని, భక్తులు మెచ్చుకునేలా ఏర్పాట్లు చేయాలన్నారు. వార్డుల్లో సేకరించిన చెత్తను డంపింగ్ యార్డులోనే వేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. చెత్త సేకరణ విషయంలో ప్రజలు గ్రామపంచాయితీ సిబ్బందికి సహకరించాలని సూచించారు. భద్రాచలం పుణ్యక్షేత్రంలో పరిశుభ్రత ఉట్టిపడేలా చూడాలని, ఇందుకు ప్రజల భాగ స్వామ్యం కూడా ఎంతో అవసరమన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ దనియాల వెంకటేశ్వర్లు, డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ జాన్ మిల్టన్, గ్రామపంచాయితీ ఇఓ శ్రీనివాస్, డిగ్రీ కళాశాల విద్యార్థులు, గ్రామపంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

ప్రజాపక్షం/కల్లూరు: కల్లూరు మండల పరిధిలోని లక్ష్మీ పురం, కొర్లగూడెం గ్రామాలలో ఐకెపి కొనుగోలు కేంద్రాలను స్థానిక ఎమ్మెల్యే మట్టా రాగమయి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రంలోని అమ్ముకొని లాభాలను పొందాలని కోరారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పులి సాంబశివుడు, ఎంపీడీవో చంద్రశేఖర్, ఏవో రూప, ఏపిఎం అశోక రాణి, ఐకెపి వివోఏలు కొనుగోలు కేంద్రం కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాపక్షం/ఎర్రుపాలెం : గత కొన్ని రోజులుగా కురుస్తున్న అకాల వర్షాలకు ప్రకృతి వైపరీత్యాలకు పంటలు నష్టపోయిన రైతులకు నష్టపరిహారం అందించి ఆదుకోవాలని సిపిఎం పార్టీ రైతు సంఘం నాయకులు డిమాండ్ చేశారు. సోమవాం మండల తహశీల్దార్ కార్యాలయం ఎదుట రైతుల సమస్యలపై రైతు సంఘం జిల్లా నాయకులు గొల్లపూడి పెద్ద కోటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన ధర్నాలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దివ్వెల వీరయ్య, మండల కార్యదర్శి మద్దాల ప్రభాకర్‌రావు పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు నల్లమోతు హన్మంతరావు, దూదిగం బసవయ్య, షేక్.లాల్, షేక్.నాగుల్‌మీరా, లగడపాటి అప్పారావు, కన్నెబోయిన శ్రీనివాస్, కూడెల నాగేశ్వరరావు, తాళ్లూరి వెంకటనారాయణ, తల్లపురెడ్డి వెంకటరెడ్డి, శీలం వెంకటేశ్వరరావు, రైతులు తదితరులు పాల్గొన్నారు.